www.hamsakalam.com PRGI: TGTEL/26/A3129

సంచలన తెలుగు దినపత్రిక

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA

చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి

EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:33 FRIDAY ,JUNE 12,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 33 శుక్రవారం 12 జూన్ 2026 పేజీలు :8 వెల: 4/-




# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

## ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

హంస కలం వార్త జూన్ 11

తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్ధంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు ₹8,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. -మిగతా2లో



## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై

# నిప్పులు చెరిగిన జగ్గారెడ్డి..



హంస కలం వార్త జూన్ 11

భారతీయ జనతా పార్టీ(బీజేపీ)పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఉండకూడదని బీజేపీ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నమోదు కాని ప్రైవేట్ కేసును అడ్డుపెట్టుకుని నామినేషన్‌ను తిరస్కరించడం ఏంటని జగ్గారెడ్డి ప్రశ్నించారు. మీనాక్షి రాజ్యసభ సభ్యురాలు కాకుండా బీజేపీ సీటు చోరీ చేసిందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 'దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ తలదించుకునేలా పాలన చేస్తున్నారు. ఓట్ల చోరీ చేస్తూ బీజేపీ ఒక్కో రాష్ట్రంలో గెలుస్తూ వస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో కూడా అదే జరిగింది. -మిగతా2లో

# ఫ్రాన్స్ వేదికగా జీ7 సదస్సు..

## వరుసగా 7వ దఫా హాజరవుతున్న మోదీ

హంస కలం వార్త జూన్ 11

ప్రతిష్ఠాత్మక 'జీ7 దేశాల సదస్సు'లో పాల్గొనేందుకు భారతదేశం సిద్ధమైంది. ఫ్రాన్స్‌లోని 'ఎవియాన్' నగరంలో జరగనున్న 52వ జీ7 సదస్సుకు భాగస్వామ్య దేశంగా భారత్ హాజరుకానుంది. భారతదేశం ఈ సదస్సులో పాల్గొనడం ఇది 13వ సారి కాగా, ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా ఏడోసారి ఈ సదస్సుకు -మిగతా2లో



# అమెరికా దాడులు.. హోర్ముజ్‌ను మూసేసిన ఇరాన్..

హంస కలం వార్త జూన్ 11

ఆత్మరక్షణ పేరుతో ఇరాన్ పై అమెరికా భీకరదాడులు చేస్తోంది. ఇరాన్‌పై దాడులు చేస్తామని ప్రకటించిన కొన్ని గంటల్లోనే అమెరికా దాడులకు దిగింది. టెహ్రాన్ లక్ష్యంగా చేసుకుని యూఎస్ సెంట్రల్ కమాండ్ దాడులు చేస్తోంది. క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్‌లోని కీలక లక్ష్యాలపై దాడులు చేస్తోంది. ఇరాన్ దూకుడు చర్యలకు సమాధానంగానే ఈ దాడులు చేస్తున్నట్లు అమెరికా సైన్యం పేర్కొంది. ఈ దాడుల -మిగతా2లో



# అత్యధిక వేడి ముప్పున్న ప్రపంచ టాప్-30 నగరాల్లో హైదరాబాద్!

హంస కలం వార్త జూన్ 11

ప్రపంచంలోఅత్యధిక ఉష్ణోగ్రతల ముప్పును ఎదుర్కొంటున్న నగరాల జాబితా లో హైదరాబాద్ కూడా చేరింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తాజాగా వెల్లడించిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉష్ణ ప్రమాదాలు పొంచి ఉన్న 30 నగరాలలో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది. -మిగతా2లో



# హైదరాబాద్‌లో పాలు తాగి మూడు రోజులు ఆసుపత్రి పాలయ్యాను: బండి సంజయ్

హంస కలం వార్త జూన్ 11

దేశంలో రసాయనాలతో కూడిన ఆహార ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, చివరికి మామిడికాయ తినాలన్నా భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో జరిగిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.

-మిగతా2లో



# తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్: కేటీఆర్

- నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో భారీగా కురిసిన తొలి వాన
- చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమయ్యాయన్న కేటీఆర్
- కాంగ్రెస్ సర్కార్ కేవలం రాజకీయాలపైనే దృష్టి పెడుతోందని విమర్శ





# కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు.. 'టీఆర్ఎస్' పై ముప్పేట దాడి

హంస కలం వార్త జూన్ 11

కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవు తున్నాయి. పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'టీఆర్ఎస్' అనే పేరును ఇతరులకు కేటాయించవద్దంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) పలు వైపుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ వివాదంలో ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'టీఆర్ఎస్' అనే పేరు 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రతో, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తమ పార్టీని ప్రజలు 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని, కాబట్టి ఆ పేరును వేరొకరికి కేటాయించవద్దని కోరుతూ ఈసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. -మిగతా2లో

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ పై నిప్పులు చెరిగిన జగ్గారెడ్డి..

తాజాగా మీనాక్షి నటరాజన్ రాజ్యసభ ఎన్నికను అడ్డుకుని సీటు చోరీ చేశారు. సాదాసీదా మీనాక్షి నటరాజన్‌ను అడ్డుకోవాల్సిన అవసరం ఏంటి?. దేశంలో బీజేపీ మహాభారతాన్ని మళ్లీ మొదలుపెట్టింది. మహాభారతంలో రాహుల్ గాంధీ ధర్మరాజులాంటి వాడు. మోదీ కౌరవుల నాయకుడు దుర్యోధనుడి లాంటివాడు. దుర్యోధనుడి కుటుంబంలో అందరూ డేంజరే. రాహుల్ గాంధీ శత్రువులను కూడా ప్రేమిస్తారు. మోదీ మిత్రులను కూడా శత్రువుల్లా చూస్తారు. ఉదయం లేచినప్పటి నుంచి రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను ఏం చేయాలనే ఆలోచన తప్ప మోదీకి వేరే పనే ఉండదు. పరిపాలన చేయాలనే ఆలోచన ఆయనకు లేదు. ఒక్క రాజ్యసభ సీటు కోసం మోదీ ఇంత దిగజారాలా?. దేశంలో బీజేపీ గలీజ్ రాజకీయాలు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభ అభ్యర్థిగా ఏఐసీసీ, రాహుల్ గాంధీ ప్రకటించారు. రెండు రాజ్యసభ సీట్లు బీజేపీకి, ఒకటి కాంగ్రెస్‌కు వచ్చే అవకాశం ఉంది. బీజేపీకి నైతిక విలువలు లేవు. మీనాక్షి నటరాజన్‌ను అడ్డుకోవడానికి దేశ ప్రజలు మీకు అవకాశం ఇవ్వలేదు. నటరాజన్ నిజాయతీ గల మనిషి. ఆమెను రాజ్యసభకు ఎన్నిక కాకుండా కింది స్థాయి నుంచి మోదీ వరకు అడ్డుకోవాల్సిన అవసరం ఏంటి?. మోదీ 12 సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఒక్క రాజ్యసభ సీటు కోసం పీఎంవో కార్యాలయం ఎందుకు ఇంతలా పని చేయాలి?. ఆమెకు నోటీసులు మాత్రమే ఇచ్చారు, కేసు నమోదు కాలేదు. ఇంతలా పొలిటికల్ గేమ్ ఎందుకు ఆడుతున్నారో తెలంగాణ బీజేపీ నేతలు చెప్పాలి. 12 సంవత్సరాల్లో మోదీ 24 కోట్ల ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోయారు?. దీనిపై తెలంగాణ బీజేపీ నాయకులు సమాధానం చెప్పగలరా?' అని ప్రశ్నించారు.

## అమెరికా దాడులు.. హోర్ముజ్‌ను మూసేసిన ఇరాన్..

ఈ దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. హోర్ముజ్ జలసంధి ద్వారా 10 కోట్ల బ్యారెళ్ల చమురు తరలించామని తెలిపారు. హోర్ముజ్ ద్వారా 200 నౌకలు సురక్షితంగా తరలించామన్నారు. అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై ఇరాన్ దాడులు చేస్తోంది. అమెరికాకు చెందిన 18 కీలక ఎయిర్‌బేస్‌లను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ఎయిర్‌ఫోర్స్, నేవీ దాడులు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కీలక ప్రకటన చేసింది. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు తెలిపింది. అమెరికా దాడుల నేపథ్యంలో హోర్ముజ్‌ను మూసివేస్తున్నట్లు వెల్లడించింది. హెచ్చరికలు పక్కనపెట్టి హోర్ముజ్ దాటితే దాడులు తప్పవని హెచ్చరించింది. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య మొదలైన యుద్ధం అమెరికా ఎంట్రీతో దారుణ పరిస్థితులకు దారి తీసింది. ఇప్పుడు ఇరాన్, అమెరికా దేశాల మధ్య వార్ జరుగుతోంది. హోర్ముజ్ మీద ఆధిపత్యం కోసం రెండు దేశాలు గొడవపడుతున్నాయి. శాంతి చర్చలు సఫలం అవ్వటం లేదు. హోర్ముజ్ జలసంధి, ఒమన్ తీరప్రాంతంలో తమ ఆంక్షలను ఉల్లంఘించి ఇరాన్ చమురును రవాణా చేస్తున్న విదేశీ నౌకల పై అమెరికా సైన్యం దాడులు చేస్తోంది. ఈ విదేశీ నౌకలలో పనిచేస్తున్న భారతీయ నావికులు దాడుల వల్ల ప్రమాదంలో పడుతున్నారు. ఒమన్ తీరంలో భారతీయులున్న నౌకలపై అమెరికా తాజాగా దాడులు చేసింది. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయులు గల్లంతయ్యారు. సహాయక సిబ్బంది 21 మందిని రక్షించారు.

## హైదరాబాద్‌లో పాలు తాగి మూడు రోజులు ఆసుపత్రి పాలయ్యాను: బండి సంజయ్

హైదరాబాద్‌లో పాలు తాగి తాను మూడు రోజులు ఆసుపత్రి పాలైన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం భూమంతా కెమికల్స్‌తో నిండిపోయిందని, ఈ రోగాలకు కారణం, నివారణ రెండూ మన చేతుల్లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 2,400 కోట్లు కేటాయించిందని తెలిపారు. ప్రారంభంలో రెండు, మూడేళ్లు లాభాలు రాకపోయినా, ఆ తర్వాత సేంద్రీయ సాగు చేసే రైతులు కోటీశ్వరులు కావడం ఖాయమన్నారు. ప్రజలు కూడా ఆర్గానిక్ ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. యూరియా సబ్సిడీ కోసం బడ్జెట్‌లో రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, అందులో రూ. 1.20 లక్షల కోట్లు విదేశాల నుంచి యూరియా దిగుమతికే వెచ్చించడం బాధాకరమన్నారు. రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లిస్తామని, ఆ పంటలకు మద్దతు ధర లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. విదేశీ దిగుమతులను తగ్గించి, స్వదేశీ ఉత్పత్తులను పెంచడానికే మోదీ ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రోత్సహిస్తోందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## హైదరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్.. రూ.5000 కోట్ల స్కామ్‌కు చెక్!

హైదరాబాద్ పోలీసులు సుమారు రూ. 5,000 కోట్ల భారీ ఆర్థిక మోసాన్ని సకాలంలో గుర్తించి అడ్డుకున్నారు. 'ఇగ్నైట్' పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న మనీ సర్క్యులేషన్ నెట్‌వర్క్‌ను ఛేదించి, నలుగురు కీలక నిందితులను అరెస్టు చేశారు. అమాయక ప్రజల నుంచి భారీగా నగదు వసూలు చేసేందుకు సిద్ధమైన ఈ ముఠా కుట్రను సీసీఎస్ పోలీసులు ముందే పసిగట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు వెల్లడించారు. ఈ వ్యవహారంలో హైదరాబాద్ పోలీసులు 'ఆపరేషన్ ఇగ్నైట్ క్రాక్‌డౌన్' పేరిట ప్రత్యేక చర్యలు చేపట్టారు. కేరళ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. సదరు సంస్థ భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన కేవలం 18 రోజుల్లోనే పోలీసులు రంగంలోకి దిగి, పెను నష్టం జరగకుండా నివారించడం విశేషం. గతంలో నిషేధానికి గురైన క్యూనెట్, విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ నెట్‌వర్క్‌ల నిర్వాహకులే 'ఇగ్నైట్' పేరిట ఈ సరికొత్త మోసానికి తెరలేపినట్లు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) దర్యాప్తులో వెల్లడైంది.

# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్ఏఐకి ₹626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ అమరావతి బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

# ఫ్రాన్స్ వేదికగా జీ7 సదస్సు.. వరుసగా 7వ దఫా హాజరవుతున్న మోదీ

ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రత్యేక మీడియా సమావేశంలో పీఎం మోదీ పర్యటన వివరాలను అధికారికంగా వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 13 నుంచి 18 వరకు ఫ్రాన్స్, స్లొవేకియా దేశాలలో అధికారిక పర్యటనలు చేయనున్నారు. విదేశాంగ శాఖ కార్యదర్శి సీబీ జార్జ్ ఈ పర్యటన గురించి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా శాంతి, భద్రత, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి సవాళ్లను పరిష్కరించడంలో భారత్ చేస్తున్న కృషికి దక్కిన గుర్తింపునకు నిదర్శనమే ఈ నిరంతర భాగస్వామ్యమని చెప్పారు. జూన్ 15 నుంచి 17 వరకు జరిగే ఈ సదస్సులో, భారత్‌తో పాటు 'గ్లోబల్ సౌత్' (అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల) ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ప్రపంచ దేశాల నేతలతో ప్రధాని మోదీ చర్చించనున్నారు. జూన్ 16, 17 తేదీల్లో జరిగే అవుట్‌రీచ్ సెషన్లలో ప్రధానమంత్రి పాల్గొంటారు. ఈ ఏడాది జీ7 సదస్సులో ముఖ్యంగా ఐదు ప్రధాన అంశాలపై చర్చలు జరగనున్నాయి. సురక్షితమైన, సమర్థవంతమైన పద్ధతిలో ఏఐ సాంకేతికతను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం. అంతర్జాతీయంగా ఆర్థిక అసమానతలను తగ్గించి, సమతుల్య వృద్ధిని సాధించడం. కీలకమైన ఖనిజాల సప్లై చైన్‌ను బలోపేతం చేయడం. ప్రస్తుతం ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన అంతర్జాతీయ వివాదాలు, సంక్షోభాలకు శాంతియుత పరిష్కారాలు కనుగొనడం. అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరాలపై ఉమ్మడి పోరాటం. ఇవే ప్రధానాంశాలుగా సదస్సు జరుగబోతోంది. జూన్ 13 - 14 (నైస్, ఫ్రాన్స్): పర్యటన మొదటి విడతలో భాగంగా ప్రధాని మోదీ, ఫ్రాన్స్‌లోని 'నైస్' నగరానికి చేరుకుంటారు. అక్కడ ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌తో దౌత్యపరమైన ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇరుదేశాల బంధాన్ని 'స్పెషల్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్' స్థాయికి చేర్చిన తర్వాత జరుగుతున్న కీలక సమావేశం ఇది. ఇదే వేదికపై ఇరునేతలు కలిసి 'భారత్ ఇన్నోవేట్స్' ఈవెంట్‌ను ప్రారంభిస్తారు.

# తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్: కేటీఆర్

నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో కురిసిన తొలి పెద్ద వానకే నగరం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. 'తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నగర ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో నరకం చూస్తున్నా కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాకాలం కంటే ముందే ఎస్ఎన్‌డీపీ, ఎస్ఆర్‌డీపీ పథకాల ద్వారా నాలాల పూడికతీత, వ్యర్థాల తొలగింపు పనులను పక్కాగా సమీక్షించేవాళ్లమని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పద్ధతులను పూర్తిగా గాలికొదిలేయడం వల్లే చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమయ్యాయని ఆరోపించారు. తెలంగాణ ఆర్థిక ఇంజన్ అయిన హైదరాబాద్ ప్రగతిని రేవంత్ సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, పరిపాలనను వదిలేసి కేవలం రాజకీయాల పైనే దృష్టి పెడుతోందని ఆరోపించారు. వర్షం పడగానే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, విద్యుదాఘాతాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న ఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి ముందస్తు సన్నద్ధత ఎక్కడ ఉందని నిలదీశారు. పాలనను పక్కనబెట్టి ప్రతిపక్షాలపై కక్షసాధింపులకు ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. ఈ తొలి వాన రాజకీయం ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య లొల్లిని మరింత ముదిరేలా చేసింది.

# అత్యధిక వేడి ముప్పున్న ప్రపంచ టాప్-30 నగరాల్లో హైదరాబాద్!

ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రతల ముప్పును ఎదుర్కొంటున్న నగరాల జాబితాలో హైదరాబాద్ కూడా చేరింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తాజాగా వెల్లడించిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉష్ణ ప్రమాదాలు పొంచి ఉన్న 30 నగరాలలో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వేగవంతమైన పట్టణీకరణ వల్ల తలెత్తుతున్న పర్యావరణ ముప్పులకు ఈ నివేదిక అద్దం పడుతోంది. 'మూవింగ్ బియాండ్ ఎక్స్‌పోజర్' పేరిట ప్రపంచవ్యాప్తంగా 205 ప్రధాన నగరాలపై ఈ పరిశోధన నిర్వహించారు. కేవలం గరిష్ఠ ఉష్ణోగ్రతలు కాకుండా, నగరాల్లోని కూలింగ్ సదుపాయాలు, పచ్చదనం, సామాజిక-ఆర్థిక పరిస్థితులు వంటి వివిధ అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ నివేదికను రూపొందించారు. ఒక కోటికి పైగా జనాభా కలిగిన హైదరాబాద్ నగరానికి 'హీట్ వల్నరబిలిటీ ఇండెక్స్'లో 0.68 స్కోర్ లభించింది. ఈ జాబితాలో కైరో, మనీలా వంటి అంతర్జాతీయ నగరాల సరసన హైదరాబాద్ నిలిచింది. భారత్‌లోని అహ్మదాబాద్, నాగ్‌పూర్, మదురై నగరాల్లో హైదరాబాద్ కంటే ఎక్కువ ముప్పు ఉన్నట్టు ఈ నివేదిక స్పష్టం చేసింది. కాగా ముంబై, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ వంటి నగరాల పరిస్థితి కాస్త మెరుగ్గా ఉన్నట్లు వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉష్ణ ముప్పును ఎదుర్కొంటున్న టాప్-50 నగరాల్లో 14 భారత్‌కు చెందినవే కావడం గమనార్హం. ఈ ఏడాది వేసవిలో హైదరాబాద్ నగరం గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతటి తీవ్రమైన ఎండలను చవిచూసింది. ఏప్రిల్ 1 నుంచి జూన్ 5 మధ్యకాలంలో సుమారు 47 రోజులు పాటు ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. నగరం వేగంగా విస్తరించడం, పచ్చదనం క్షీణించడం, తగ్గిన కూలింగ్ సదుపాయాలు అందరికీ అందుబాటులో లేకపోవడం వంటి కారణాలు ఈ ముప్పును మరింత తీవ్రం చేస్తున్నాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నగరాలు తక్షణమే స్పందించి పచ్చదనాన్ని పెంచాలని, అందరికీ అందుబాటులో ఉండేలా కూలింగ్ సదుపాయాలను మెరుగుపరచాలని ఈ అధ్యయనం సూచిస్తోంది.

# కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు.. 'టీఆర్ఎస్' పై ముప్పేట దాడి

కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయి. పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'టీఆర్ఎస్' అనే పేరును ఇతరులకు కేటాయించవద్దంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) పలు వైపుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ వివాదంలో ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'టీఆర్ఎస్' అనే పేరు 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రతో, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తమ పార్టీని ప్రజలు 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని, కాబట్టి ఆ పేరును వేరొకరికి కేటాయించవద్దని కోరుతూ ఈసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. మరోవైపు, కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' అనే సంస్థ కూడా 'టీఆర్ఎస్' అనే పేరు కోసం ఈసీకి దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు దరఖాస్తు చేసినట్లు తెలియవచ్చింది. ఇవి మాత్రమే కాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటన ఆధారంగా సుమారు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. అదే సమయంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో పార్టీ కూడా 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామాన్ని వాడటంపై అభ్యంతరం తెలుపుతూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ పరిణామాల నేపథ్యంలో, తమ వాదనలు వినిపించేందుకు కవిత ప్రతినిధుల బృందం త్వరలో ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతోంది. ఒకే పేరుపై ఇన్ని వైపుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న తరుణంలో కవిత తన కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరును దక్కించుకుంటారా లేదా అన్నది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

## సంపాదకీయం


### బంగారంపై మోజు తగ్గేదెలా?

జయప్రకాశ్ నారాయణ్ రాసిన 'సంక్షోభం కాదు, ఇది "సువర్ణా"వకాశం!' (28.05.2026) వ్యాసంలో దేశంలోని నిరుపయోగ ఆస్తిని ఉత్పాదక రంగంలోకి మళ్లించాలన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు. అయితే అందుకు గాను ఆయన సూచించిన 'గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ (+మీా)' ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వదు. పైగా, మరిన్ని ఆర్థిక సవాళ్లకు దారితీసే ప్రమాదం ఉంది. ఆయన ప్రతిపాదనలు బంగారపు దిగుమతులను తగ్గించకపోగా, పెంచే అవకాశం ఉంది. ఈ సమస్యకు అసలైన పరిష్కారం ఎగుమతులలో, ఆర్థిక సంస్కరణలలో ఉంది. భారతీయుల ఇళ్లలో దాదాపు 5 ట్రిలియన్ డాలర్ల విలువైన బంగారం నిల్వలు ఉన్నట్లు అంచనా. అయితే ఇందులో అత్యధిక భాగం బిస్కెట్లు, నాణేల రూపంలో గాక నగల రూపంలోనే ఉంది. మన సంస్కృతిలో నగలు కేవలం అలంకరణ మాత్రమే కాదు, అవి కుటుంబ గౌరవం, ఆర్థిక భద్రతతో ముడిపడి ఉంటాయి. కాబట్టి, అత్యధిక శాతం కుటుంబాల వారు తమ ఆభరణాలను కరిగించడానికి ఇష్టపడరు; అత్యవసరమైతే తాకట్టు పెడతారు కానీ శాశ్వతంగా వదులుకోరు. బ్యాంకులో డిపాజిట్ చేయాలంటే ఆ నగలను కరిగించాలి. కాబట్టి, సామాన్య ప్రజలు ఈ స్కీమ్‌లో పాల్గొనే అవకాశం చాలా తక్కువ. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్ తీసుకువచ్చి, ఆశించిన స్థాయిలో ఫలితాలు రాక చివరకు నిలిపివేసింది. తన వ్యాసంలో జేపీ గారు ఒక కీలకమైన ప్రతిపాదన చేశారు. సాధారణ పౌరులను ఆదాయ వనరుల గురించి 'దొంగ--పోలీస్' తరహా ప్రశ్నలతో వేధించకూడదని చెబుతూనే, అదే సమయంలో సంఘటిత నేర ముఠాలు లేదా అవినీతి సొమ్ము ఈ పథకం ద్వారా చట్టబద్ధం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇది సిద్ధాంత రూపంలో వినడానికి బాగున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో దీనిని అమలుచేయడం ప్రభుత్వ యంత్రాంగానికి ఒక పెద్ద సవాలు. బ్యాంకు కౌంటర్ ముందుకు వచ్చే బంగారం సాధారణ పౌరుడి కష్టార్జితమా లేక నేరపూరితమైన సొమ్మా అని వేధించకుండా గుర్తించడం ప్రస్తుత బ్యాంకింగ్ వ్యవస్థకు దాదాపు అసాధ్యం. ఒకవేళ మూలాలను ప్రశ్నించకపోతే, అక్రమ సంపాదనతో బంగారాన్ని కొని బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం ద్వారా నల్లధనాన్ని వైట్ మనీగా మార్చుకునే రాజమార్గంగా మారుతుంది. దీని మూలంగా బంగారం డిమాండ్ పెరిగి అధిక దిగుమతులకు దారితీసినా ఆశ్చర్యం లేదు. అసలు బంగారం దిగుమతులు పెరగడానికి మూల కారణం ప్రభుత్వాల ఆర్థిక విధానాలే. ప్రభుత్వాలు బాధ్యతారహితంగా కరెన్సీ నోట్లను ముద్రిస్తుండటం వల్ల దేశంలో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరుగుతోంది. దీనివల్ల మన 'రూపాయి' కొనుగోలు శక్తి పడిపోతోంది. తమ కష్టార్జితం విలువ కోల్పోకుండా కాపాడుకోవడానికి భారతీయులు బంగారాన్ని ఒక సురక్షితమైన ఆశ్రయంగా చూడటానికి మానసికంగా అలవాటుపడ్డారు. ఉదాహరణకు, గత ఎనిమిది దశాబ్దాలలో 10 గ్రాముల బంగారం ధర ఎలా పెరిగిందో గమనించండి: 1950లో రూ.99, 1960లో రూ.112, 1970లో రూ.184, 1980లో రూ.1,330, 1990లో రూ.3,200, 2000లో రూ.4,400, 2010లో రూ.18,500, 2020లో రూ.48,651, 2026లో రూ.1,45,090. ఈ గణాంకాలు చూస్తే, 75 ఏళ్లలో బంగారం విలువ వంద రూపాయల నుంచి లక్షా యాభై వేలు అయిందనిపించవచ్చు. కానీ వాస్తవానికి పెరిగింది బంగారం ధర కాదు. మన ప్రభుత్వం విపరీతంగా ముద్రించిన డబ్బు వల్ల మన రూపాయి విలువ పాతాళానికి పడిపోయింది. ప్రభుత్వాలు ఇష్టానుసారం డబ్బు ముద్రించడాన్ని ఆపి, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేస్తే, బంగారం ధర అడ్డగోలుగా పెరగదు. అటువంటి వాతావరణంలో ప్రజలకు కరెన్సీపై నమ్మకం పెరిగి ఆటోమేటిక్‌గా బంగారంపై పెట్టుబడి పెట్టాలన్న ఆసక్తి తగ్గుతుంది. ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న బ్యాంకులకు మన బంగారాన్ని అప్పగించడం అత్యంత ప్రమాదకరం. 1933లో అమెరికా ప్రభుత్వం పౌరుల వద్ద ఉన్న బంగారాన్ని బలవంతంగా లాగేసుకుని, దానికి బదులుగా కాగితం డబ్బులు చేతిలో పెట్టింది. పౌరులకు ఆ బంగారాన్ని అమెరికా ప్రభుత్వం ఈ రోజుకీ తిరిగి ఇవ్వలేదు. అలాగే, 1971లో డాలర్లకు బదులుగా బంగారం ఇవ్వబోమని తేల్చిచెప్పి ప్రపంచ దేశాలను అమెరికా మోసం చేసింది. అమెరికా లాంటి అగ్రరాజ్యమే ఇలా చేస్తే, రేపు పొద్దున మన ప్రభుత్వాలు 'దేశం కోసం, ధర్మం కోసం' అంటూ ఒక ఎమోషనల్ నెరేటివ్ క్రియేట్ చేసి, మన బంగారం మొత్తం లాగేసుకుని, విలువ లేని కాగితం రూపాయలు చేతిలో పెడితే మన పరిస్థితి ఏంటి? ప్రభుత్వాల జోక్యం నుంచి మన ఆస్తి హక్కులను రక్షించుకోవాలంటే బంగారాన్ని ప్రభుత్వాలకు ఎన్నటికీ అప్పగించకూడదు. ఉపాయాలు, ఎత్తుగడలు, తెలివైన స్కీంల ద్వారా ప్రజల బంగారం కొనుగోళ్లను నియంత్రించే ప్రయత్నాలేవీ సఫలం కావు. ప్రభుత్వం స్వేచ్ఛా మార్కెట్ ద్వారా ప్రజల పెట్టుబడులకు మంచి లాభాలు వచ్చే వాతావరణం కల్పిస్తే, బంగారం కొనుగోళ్లు సహజంగానే తగ్గుముఖం పడతాయి.

# పాలకులే ఓటర్లను ఎన్నుకునే 'సర్'!






స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయమైన అత్యవసర పరిస్థితి (1975--77)కి (హెబియస్ కార్పస్ కేసుగా సుప్రసిద్ధమైన) ఏడీఎమ్ జబల్‌పూర్ వర్సెస్ శివకాంత్ శుక్లా కేసు (1976) ఎలాంటిదో... మన తరానికి ఏడీఆర్ (అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్) కేసులో సుప్రీంకోర్టు తీర్పు అలాంటిది. దేశ పౌరులకు జీవించే హక్కును సైతం నిరాకరించిన తీర్పుకు నాటి ప్రశస్త న్యాయవేత్తలలో కొంతమంది ఎందుకు ఆమోదం తెలిపారో ఈ నాటికీ మనకు తెలియదు. ఆ తీర్పు వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటన్నదికాక, ప్రతి ఒక్కరూ ఆ తీర్పు నుంచి గ్రహించిన సూచనే ముఖ్యమైనది: అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నంతవరకు పౌరుల ప్రాథమిక హక్కులకు సర్వోన్నత న్యాయస్థానం పూచీ వహించదు. సర్వాధికారాలూ కార్యనిర్వాహక వ్యవస్థవేనని ఆ తీర్పు నొక్కి చెప్పింది. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ విషయమై సుప్రీంకోర్టు తీర్పు నిజమైన ప్రాముఖ్యం కూడా అదేనని చెప్పక తప్పదు. ప్రజాస్వామ్య ఎన్నికల చరిత్రలో అతిపెద్ద ఓట్ల తొలగింపునకు ఆ తీర్పు అనుమతినిచ్చింది. అంతేకాదు, ఓటర్ జాబితాలో కొనసాగేందుకు ఎన్ని వ్యయప్రయాసలకు లోనైనాసరే ఈసీఐ అడిగిన ధ్రువీకరణ పత్రాలను విధిగా సమర్పించాల్సిందేనని ఆ తీర్పు నిర్దేశించింది. ఓటర్ జాబితాల నుంచి ఎవరెవరు మినహాయించబడ్డారో పరిగణనలోకి తీసుకోనేలేదు. ప్రజాస్వామ్యానికి మౌలిక ప్రాతిపదిక అయిన ఓటుహక్కుకు వాటిల్లిన ప్రమాదంపై సర్వోన్నత న్యాయస్థానం అటువంటి వైఖరి చూపడం సమంజసమేనా? అదొక నైతిక వైఫల్యమే, సందేహం లేదు. నైతిక వైఫల్యమే ఆ తీర్పు ప్రధాన పాపమని న్యాయశాస్త్ర కోవిదుడు రుద్రాక్ష లక్రా నిక్కచ్చిగా విమర్శించారు. వయోజన పౌరులు ఓటుహక్కును కోల్పోవడం, మరింత స్పష్టంగా చెప్పాలంటే వారికి ఆ హక్కును నిరాకరించడం వల్ల ప్రజాస్వామ్యం ఎలా శోభిస్తుంది? ఈ అప్రజాస్వామిక చర్యకు బాధితులైనవారికి న్యాయం చేయవలసింది, చేసి తీరాల్సింది ఎవరు? రాజ్యాంగ సంరక్షుడు అయిన సుప్రీంకోర్టు కాదా? మరి ఆ అత్యున్నత ధర్మపీఠమే ఓటుహక్కు తొలగింపు బాధితులకు తన తలుపులను మూసివేయడం గర్హనీయం. ఏడీఆర్ తీర్పును భావి తరాలు ఎలా గుర్తుచేసుకుంటాయో మరి చెప్పనవసరం లేదు. ఏడీఆర్ కేసులో వాదనలు వింటున్న సందర్భంగా ద్విసభ్య ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ బాగ్చీ 'కోర్టు శూన్యంలో పనిచేయదు' అని వ్యాఖ్యానించారు. బిహార్‌లో 'సర్' ప్రక్రియ ఫలితంగా ఓటర్ జాబితాల నుంచి మినహాయింపునకు గురైన ఓటర్లు ఎటువంటి నిరసన ప్రదర్శనలకు దిగలేదన్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన ఆ వ్యాఖ్య చేశారు. న్యాయస్థానం వెలుపల సమాజంలో నిరసనలు లేవన్న వైఖరి న్యాయ విచారణ విధానాన్ని ప్రభావితం చేయలేదని ఎలా భావించగలం? వీధి నిరసనలు లేకపోవచ్చుగానీ సర్వోన్నత న్యాయస్థానం గమనంలోకి తీసుకోవాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి: బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు నెలల సమీపంలోకి వచ్చినప్పుడు సర్ ప్రక్రియ అమలును హడావుడిగా ప్రారంభించారన్న వాస్తవాన్ని సుప్రీంకోర్టు గమనంలోకి తీసుకుని ఉండాల్సింది. ఎన్నికల కమిషనర్ల నియామకాల విషయంలో ప్రభుత్వం యుక్తిగా సుప్రీంకోర్టుకు ప్రమేయం లేకుండా ఎలా చేసిందో కూడా గౌరవనీయ న్యాయమూర్తులు గుర్తు చేసుకుని ఉండవల్సింది. ఎన్నికల సంఘం ప్రధానాధికారి నిస్సిగ్గుగా పక్షపాతవైఖరితో వ్యవహరించడాన్ని ఎలా మౌనంగా చూస్తుండిపోయారు, మిలార్డ్స్? బీజేపీ, ఈసీఐ మధ్య జుగల్ బందీని కూడా న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుని ఉండవల్సింది. ప్చ్, సర్వోన్నత న్యాయస్థానం ఇవేవీ చేయలేదు. నిజమే, సర్వోన్నత న్యాయస్థానం శూన్యంలో పని చేయదు. ఏదైనా ఒక విషయంలో ప్రభుత్వం ఒకసారి నిర్ణయం తీసుకుంటే దానిపై రాజ్యాంగ విహితమైన ప్రతి క్రియలకు తావు లేదు అనే సూచన ఏడీఆర్ తీర్పులో ఉందని మీరు గ్రహిస్తే మీరు క్షమార్హులే. బెయిల్ లాంటి అత్యవసర ఉపశమనానికై మీరు ఇప్పటికీ న్యాయస్థానానికి వెళ్లే వెసులుబాటు ఉంటుంది. మీ బెయిల్ మొరను న్యాయస్థానం అంగీకరించవచ్చు కూడా. అధికారంలో ఉన్న రాజకీయ పక్షానికి పెద్ద సమస్యలు ఉత్పన్నం కాని విధంగా అప్పుడప్పుడు ఉత్తేజకర తీర్పులను ఉన్నత న్యాయస్థానాలు వెలువరించవచ్చు. అయితే ప్రజాస్వామ్య వ్యవస్థను కూల్చివేసే ప్రయత్నాలను న్యాయవ్యవస్థ నియంత్రించగలదని మీరు భావిస్తే అది తప్పకుండా అమాయకత్వమే అవుతుంది. అత్యవసర పరిస్థితి కాలంలో వలే, మన గణతంత్ర రాజ్యానికి రాజ్యాంగ రక్షణ అత్యవసరమైన ప్రస్తుత సందర్భంలో కూడా సర్వోన్నత న్యాయస్థానం తన రాజ్యాంగ బాధ్యతను త్యజించింది. ఇది వాస్తవం. 'సర్'లో చట్టపరమైన లోపాలు తీవ్రంగా ఉన్నాయి. చట్టం నిర్దేశించిన స్థాపిత విధానాలను అది విస్మరించింది. ఓటర్ల నమోదు నిబంధన (1960)లనూ పట్టించుకోలేదు. అంతెందుకు ఓటర్ల జాబితాపై తన సొంత మాన్యువల్ మార్గదర్శకాలను సైతం ఉపేక్షించింది. అయినా సర్‌ను అమలుపరుస్తున్న పద్ధతులను సమర్థిస్తూ ఈసీఐ చేసిన వాదనలను సర్వోన్నత న్యాయస్థానం గుడ్డిగా విశ్వసించింది. ఆ వాదనలు విశ్వసించలేనివిగా ఉన్నాయని అనిపించినా ఆ అపనమ్మకాన్ని పక్కన పెట్టేందుకు కోర్టు సుముఖత చూపింది! 'సర్'కు ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు దేశవ్యాప్తంగా ఓటర్ జాబితాల సవరణకు ఉన్న ప్రామాణిక విధానాలను పక్కన పెట్టి నియోజకవర్గాల వారీగా ఉన్న ఒక నిబంధనను ఈసీఐ ఉపయోగించుకున్నది. న్యాయస్థానం ఇందుకు అంగీకరించింది. వలసలు, పట్టణీకరణ మొదలైన సాధారణ అంశాలను కూడా ఇందుకు పరిగణనలోకి తీసుకునేందుకు అనుమతించింది. ఈసీఐ కోరిన దానికంటే కూడా ఎక్కువ స్వేచ్ఛను ఇచ్చేందుకు కోర్టు వెనుకాడలేదు. ఇది ఎంతవరకు చట్టబద్ధం? 'సర్'కు ప్రభుత్వ మద్దతు ఉన్నది. ఈ వాస్తవాన్ని కోర్టు గ్రహించింది. ఆ ప్రకారం దానిని సమర్థించేందుకు పూనుకున్నది! రాజకీయ అజెండాలు చట్టాలను అధిగమించేందుకు సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది. ఎలా జరిగిందిది? న్యాయసూత్రాలను ఉద్దేశపూర్వకంగా మార్చివేసింది. వాటికి తప్పుడు భాష్యాలు చెప్పింది. లేదూ, తప్పుగా ఉటంకించింది. ఎన్నికలు, ఓటర్ జాబితాల సవరణకు సంబంధించిన కేసులలో సర్వోన్నత న్యాయస్థానం గతంలో వెలువరించిన తీర్పులను పూర్తిగా ఉపేక్షించింది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే వాస్తవాలను తిరస్కరించింది. తర్కానికి తిలోదకాలు ఇచ్చింది. ఈ కారణంగా సర్ ప్రక్రియ దేశవ్యాప్తంగా అమలయినప్పుడు ఓటర్ జాబితాల నుంచి ఇంచుమించు పది కోట్ల ఓటర్లను మినహాయించే విపత్కర పరిస్థితికి ఆస్కారమేర్పడింది. గమనార్హమైన విషయమేమిటంటే ఈ సామూహిక తొలగింపులు వాస్తవ వయోజన పౌరుల జనాభాపై అధికారిక గణాంకాలకు విరుద్ధంగా ఉండడం. బిహార్ తుది ఓటర్ జాబితాలే అందుకు నిదర్శనం. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఓటర్ జాబితాలను సవరించడానికి బదులుగా నకిలీ, తప్పుడు వివరాలతో నింపుతున్నారని వెల్లువెత్తిన విమర్శలు ఎంత మాత్రమూ నిరాధారమైనవి కావు. ఓటర్ జాబితాలలో ఎవరిని చేర్చాలి, ఎవరిని తొలగించాలి అనే విషయంలో కోర్టు జోక్యం చేసుకోలేదు. ఓటర్ జాబితాలను తయారు చేసే విషయంలో ఈసీఐకు పరిమితులు లేని స్వేచ్ఛనిచ్చిందని చెప్పవచ్చు. ఇదే వ్యవస్థలోని అసలు మార్పును సూచిస్తుంది. సర్‌ను సమర్థించవచ్చు. అయితే ఓటర్ల జాబితాలపై ఈసీఐ సొంత మాన్యువల్‌ను తప్పనిసరిగా అనుసరించాలని కోర్టు ఎందుకు నిర్దేశించలేదు? సర్‌ను ఎప్పుడు అమలుపరచాలి అనే విషయమై ఓటర్లకు అనుకూలమైన సమయ నిర్దేశన కూడా చేసి ఉండాల్సింది. జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి అవకాశమివ్వవలసివున్నది. అలా జరిగి ఉంటే తప్పుడు కారణాలతో జాబితాల నుంచి తొలగింపబడిన ఓటర్లకు ఊరట కలిగి ఉండేది. సరైన పద్ధతులతో ఓటరుగా నమోదు కావడానికి ప్రయత్నించేందుకు వారికి వెసులుబాటు ఉండేది. 'సర్' అమలులో పారదర్శకత, బహిరంగ విచారణ ఆవశ్యకత గురించి నొక్కి చెప్పి ఉండాల్సింది. సర్ ప్రతి దశలోను మెషీన్‌పై చదవదగ్గ జాబితాను అందుబాటులో ఉంచాలని ఈసీఐని ఆదేశించి ఉండాల్సింది. తొలగింపబడిన 'చట్టవిరుద్ధమైన విదేశీయుల' సంఖ్య ఎంతో తెలపాలని కూడా ఈసీఐని అడిగి ఉండాల్సింది. ఇవన్నీ గత 75 సంవత్సరాలుగా ఈసీఐ అనుసరిస్తున్న మార్గదర్శకాలే కదా. మరి ఇప్పుడు 'సర్' విషయంలో వాటిని ఎలా పక్కన పెట్టారు? 'సర్' రాజ్యాంగ విహితమేనని, అర్హులైన ఓటర్లను రక్షించేందుకు ఈ ప్రక్రియలో విధానపరమైన భద్రతలు ఉన్నాయని నిర్ధారించిన సుప్రీంకోర్టు తీర్పు అంతిమంగా ఓటర్ జాబితాల నుంచి దేశవ్యాప్తంగా పది కోట్ల ఓటర్ల పేర్లను తొలగించేందుకు ప్రాతిపదికలు కల్పించింది. రాజ్యాంగం, ప్రజాప్రాతినిధ్య చట్టం(1950)నే కాకుండా ఓటర్ల నమోదు నియమాల(1960)ను సైతం సవరించకుండా ఈ తొలగింపులు జరిగేందుకు అనుకూలతలను సృష్టించింది. ప్రాతినిధ్య ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు విఘాతం కలిగించే మార్గదర్శకాలు, పద్ధతులను సైతం సమకూర్చింది. ఈసీఐ అండదండలతో పాలకులు ఇప్పుడు ఓటర్ జాబితాల నుంచి తాము ఇష్టపడని వ్యక్తుల లేదా ఒక సామాజిక సముదాయానికి చెందిన వారి ఓటుహక్కును రద్దుచేయడం సుసాధ్యమవుతుంది. ఇటువంటి పరిస్థితి దాపురించవచ్చని దశాబ్దాల క్రితమే జర్మన్ మహాకవి బెర్టోల్ట్ బ్రెఖ్ట్ ఊహించారు: ప్రజలు తమ పాలకులను ఎన్నుకోవడానికి బదులుగా తమకు అనుకూలంగా ఉండే ప్రజలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ పాలకులకు లభిస్తుంది!

# అన్నపూర్ణ స్కీమ్‌కు 10 సంవత్సరాలు పూర్తి

( జూన్ - 11- హంస కలంవార్త )

దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ఆధ్వర్యంలో అన్నపూర్ణ స్కీమ్ ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అలాగే బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దివ్యాంగుల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే రామచంద్రయ్య తో కలిసి త్వరలో మరింత పెద్ద స్థాయిలో సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, మహిళా అధ్యక్షురాలు కవిత, సుజాత గౌడ్, పారిజాత, స్వాతి ముదిరాజ్, సీనియర్ నాయకులు దారం వెంకటేశం గుప్త,స్థానిక నాయకులు మహంకాళి సూర్యనారాయణ, జేరుపోతుల రవీందర్ రావు , ఎడ్ల ప్రభాకర్,దారం సతీష్ గుప్తా,దండు కుమార్,ముత్యాల మురళీధర్, మల్లారెడ్డి,నర్ర దేవేందర్ రెడ్డి, మొగుడంపల్లి కిరణ్ గుప్తా, కందుల రమేష్,సోషల్ మీడియా అధ్యక్షులు మొహమ్మద్ బాబా బాలానగర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు సూర్య ప్రకాష్ కోరపాటి తదితరులు పాల్గొన్నారు. అలాగే బాలానగర్ ప్రాంతానికి చెందిన దివ్యాంగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో

( జూన్ - 11- హంస కలంవార్త )

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.. ప్రధానంగా అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి నాయకులు ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇవ్వడం సోచినీయంగా ఉందని.. ప్రజల ఆగ్రహానికి గురి కావద్దని హితవుపలికారు.. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన ఫ్లై ఓవర్లు ,అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణాలు, నాలాల అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ ఏర్పడి రెండున్నర సంవత్సరాలైనా కూడా ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని.. ఆనాడు చేసిన పనులకు మళ్లీ శంకుస్థాపన చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు ..మూసీ నది ప్రక్షాళన అంటూ గత రెండున్నర ఏళ్ల నుంచి చెప్పడమే తప్ప కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని.. మహిళకు తులం బంగారం ఇస్తామని అబద్ధపు హామీలు చెప్పి ప్రభుత్వం లోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా కూడా ఒక్క హామీ నిలబెట్టుకోలేకపోవడం.. ప్రజల్లో ఆగ్రహానికి గురిచేస్తుందని.. రాబోయే రోజుల్లో ప్రజల చేత గట్టి బుద్ధి చెప్పించుకునే రోజు దగ్గరలోనే ఉందని మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా అన్నారు.. బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి.. ధైర్యం లేక ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేని స్థితిలో కొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారని ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో రాజీనామాలు చేసి తిరిగి గెలవాలని.. దీనికి తాము సిద్ధంగా



ఉన్నామని సవాల్ విసిరారు.. రాబోయే రోజుల్లో ఇటువంటి వారికి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని ఆయన తెలిపారు...

# తుర్క చెరువును అభివృద్ధిపరిచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తాం





-బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

( జూన్ - 11- హంస కలంవార్త )

సిఎంసి నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధి బండారి లేఅవుట్, తుర్క చెరువు ప్రాంతాలలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రజా సమస్యలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు లో ప్రెజర్ తో నీటి సరఫరా, లైబ్రరీ పైకప్పు లీకేజీ, ఒంటరి మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు, ఎస్ఎన్డిపి పనుల వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వర్షం వచ్చిన ప్రతిసారి బండారి లేఔట్ లోని ప్రజలు వరద నీటి సమస్యతో భయాందోళనకు గురయ్యేవారని గత 12 ఏళ్ల కాలంలో ఎస్ఎన్డిపి పనుల ద్వారా వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. బండారి లేఔట్ లోని లైబ్రరీ పైకప్పు లీకేజీ సమస్య పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి పైకప్పు లీకేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయింప చేయడంతో పాటు పెన్షన్లను, దారిద్యరేఖకు దిగువన ఉన్నవారికి రేషన్ కార్డులను ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో ఎస్ ఎన్ డి పి పనుల ద్వారా బండారి లేఔట్ లో వరద ముంపు తీవ్రతను తగ్గించామని, రానున్న రోజుల్లో కూడా ఎస్ ఎన్ డి పి ఫేస్ -2 పనులను త్వరితగతిన పూర్తి చేసి వరద ముంపు సమస్యకు శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో కలసి తుర్క చెరువును సందర్శించిన ఎమ్మెల్యే చెరువులో మురుగునీరు కలవకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మురుగునీటిని బయటకు పంపించి వాకింగ్ ట్రాక్, పిల్లల కోసం ఆట సామాగ్రి తో పాటు చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సాబెర్ అలీ, ఇరిగేషన్ డీఈ నాయక్, ఈఈ సురేష్ బాబు, వాటర్ వర్క్స్ మేనేజర్ సౌమ్య, ఏఈ రవీంద్ర నాయక్, ఇంజనీరింగ్ ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ జ్యోతి నరసింహారెడ్డి, చందు ముదిరాజ్, బాలాజీ నాయక్, గాజుల సుజాత, సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నరసింహారాజు, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవి, పద్మావతి, లక్ష్మీ కుమారి, భారతి, శ్రీదేవి, మాన్య తదితరులు పాల్గొన్నారు.

# కుక్కే సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం

-వాసుకి నాగరాజును కాపాడే కార్తికేయుడు

( జూన్ - 11- హంస కలంవార్త )

భారతదేశంలోనే అత్యంత ముఖ్యమైన, విశిష్టమైన సర్ప దోష నివారణ క్షేత్రం... పశ్చిమ కనుమల అందమైన ప్రకృతి ఒడిలో, నాగరాజు మరియు సుబ్రహ్మణ్య స్వామి ఇద్దరూ కలిసి అనుగ్రహించే కర్ణాటకలోని ప్రసిద్ధ 'కుక్కే సుబ్రహ్మణ్య క్షేత్రం'. మూలవిరాట్టు: శ్రీ సుబ్రహ్మణ్య స్వామి మరియు నాగరాజ వాసుకి. ఆలయ ప్రాంతం: సుబ్రహ్మణ్య (మంగళూరు సమీపంలో), దక్షిణ కన్నడ జిల్లా, కర్ణాటక. ఈ పుణ్యక్షేత్రం యొక్క అసాధారణ ఆధ్యాత్మిక రహస్యాలు ?వాసుకి నాగరాజుకు ఆశ్రయం: మహావిష్ణువు వాహనమైన గరుడుడి నుండి తమను తాము రక్షించుకోవడానికి, సర్పాల రాజైన వాసుకి మరియు ఇతర నాగసర్పాలు ఇక్కడి 'కుమారధార' నదీతీరంలో తపస్సు చేశాయి. ఆ సమయంలో మురుగన్ (సుబ్రహ్మణ్య స్వామి) ప్రత్యక్షమై, వాసుకి నాగరాజుకు ఆశ్రయం కల్పించి, "ఇకపై ఈ క్షేత్రంలో నన్ను పూజించే భక్తులు నిన్ను కూడా పూజిస్తారు" అని వరమిచ్చారు. ?సర్ప సంస్కార పూజ: భారతదేశంలో ఎన్నో చోట్ల నాగ పూజలు జరుగుతున్నప్పటికీ, జాతకంలో ఉన్న అత్యంత కఠినమైన 'కాలసర్ప దోషం' మరియు నాగ దోషాలను తొలగించడానికి ఇది అత్యంత ప్రధానమైన క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇక్కడ నిర్వహించే 'సర్ప సంస్కార పూజలు' ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. ?పవిత్ర కుమారధార నది: ఈ ఆలయానికి వచ్చే భక్తులు ముందుగా పవిత్ర కుమారధార నదిలో స్నానం చేసిన తర్వాతే నాగరాజును, సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుంటారు. ?పూజా ఫలాలు (భక్తుల నమ్మకం): దీర్ఘకాలిక చర్మ వ్యాధుల నివారణ: శరీరంపైన మచ్చలు, అలర్జీలు మరియు దీర్ఘకాలిక చర్మ వ్యాధులతో బాధపడేవారు, ఈ క్షేత్రంలోని పుట్టమన్ను (ప్రసాదం) ధరిస్తే నయమవుతుందని భక్తుల అచంచలమైన నమ్మకం. వ్యాపార అడ్డంకులు తొలగడం: రాహు, కేతు గ్రహాల ప్రభావం వల్ల వ్యాపారంలో నిరంతరం నష్టాలు చవిచూసేవారికి, అప్పుల బాధల్లో ఉన్నవారికి ఈ స్వామి ఆరాధన ఒక



కొత్త మార్గాన్ని చూపిస్తుంది. వంశ దోష నివారణ: కుటుంబంలో వరుసగా జరిగే అకాల మరణాలు మరియు వంశంలో సుదీర్ఘకాలంగా ఎదురవుతున్న వివాహ అడ్డంకులు ఈ స్వామిని పూజించడం వల్ల పూర్తిగా తొలగిపోతాయి. కుక్కే సుబ్రహ్మణ్యుడిని శరణు వేడితే, మనల్ని పీడిస్తున్న సర్ప దోషాలన్నీ భస్మమైపోతాయి! ఆలయ సమాచారం: దర్శన వేళలు: ఉదయం 5:00 నుండి మధ్యాహ్నం 1:30 వరకు, తిరిగి సాయంత్రం 3:30 నుండి రాత్రి 8:00 వరకు.

# ఆల్విన్ సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ల లో గల పార్క్ లలో నెలకొన్న పలు



( జూన్ - 11- హంస కలంవార్త )

సమస్యలు మరియు చేపట్టవలసిన పార్క్ ల అభివృద్ధి పై అర్బన్ బయో డైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ మరియు ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలలో పార్క్ లను సుందర శోభిత వనంలుగా తీర్చిదిద్దాలని, పార్క్ ల పరిరక్షణ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పార్క్ లను చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా చూడలని, పార్క్ లలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేల చర్యలు తీసుకోవాలని , వాకింగ్ వచ్చే వారికి ,వృద్ధులకు, పిల్లలకు, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. పార్క్ లను సుందర శోభిత వనం లుగా తీర్చిదిద్దాలని, పార్క్ లలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ప్రకృతి వనరుల క్షీణత మానవ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో పార్క్ లు అత్యవసరమని, మానవ మనుగడకు జీవనాధారం మొక్కలు అని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది అని గాంధీ తెలియచేసారు. "పర్యావరణాన్ని కాపాడుదాం... భవిష్యత్తును రక్షిద్దాం", "ఒక్క మొక్క ఎన్నో ప్రాణాలకు ఆధారం", "ప్రకృతి మన సంపద -- పరిరక్షణ మన బాధ్యత" అని గాంధీ తెలియచేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలు, కాలనీలు, విద్యాసంస్థలు, కార్యాలయాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని అన్నారు. ప్రతి పార్క్ లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటి ని ఒడిసిపట్టుకునేల చూడలని అధికారులకు గాంధీ తెలియచేసారు ఈ కార్యక్రమంలో ఖదీణ అధికారులు ప్రియాంక, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు

# ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని



( జూన్ - 11- హంస కలంవార్త )

ఎన్టీఆర్ నగర్ లో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా వెంకటేష్ గౌడ్ హారతి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం జి.ఎస్.ఆర్ నగర్ వాస్తవ్యులు నాగేష్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వాసు దేవరావు, షౌకత్ ఆలీ మున్నా, పోశెట్టిగౌడ్, అంజలి, ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాండ్ కళాకారుల రాష్ట్ర సదస్సు గోడపత్రిక ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



( జూన్ - 11- హంస కలంవార్త )

బ్యాండ్ కళాకారుల న్యాయమైన డిమాండ్ల కు నా మద్దతు ఉంటుంది. బ్యాండ్ కళాకారుల న్యాయమైన డిమాండ్ల కు తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఈనెల 16వ తేదీన సుందరయ్య కళా నిలయంలో నిర్వహించనున్న బ్యాండ్ కళాకారుల రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ను గురువారం మాజీ కార్పొరేటర్ నివాస కార్యాలయంలో బ్యాండ్ కళాకారులు, యజమానుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ వివాహ మరియు ఇతర శుభకార్యలతో పాటు వివిధ బోనాల పండుగ తదితర శుభకార్యాలే కాకుండా అంతిమయాత్ర లాంటి ప్రతి కార్యక్రమాలలో బ్యాండ్ కళాకారులు నిత్యవసరంగా మారారని అన్నారు. నిత్యం ప్రజలలో మమేకమై వారి శుభకార్యాలకు ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడుతున్న బ్యాండ్ కళాకారుల పట్ల పోలీసులు అక్రమ కేసులు బనాయించడం సరైనది కాదని అన్నారు. ముఖ్యంగా వారి ప్రధాన డిమాండ్ లైన పోలీస్ కేసులు, బ్యాండ్ సీజ్ చేయడం, శుద్ధ కాలుష్యం లాంటి పై కేసులు, తదితర డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అంగీకరించి వారికి మద్దతుగా నిలవవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ బ్యాండ్ కళాకారుల సంఘం జిల్లా ప్రెసిడెంట్. రాచర్ల శేఖర్. ఉపాధ్యక్షులు. మైముద్. కాజ మియా హరీష్. గోపాల్. నాగేందర్. గణేష్. కాశయ్య. గిరీష్. రహీం. హరీష్. బసవరాజ్.. దానయ్య. తదితరులు పాల్గొన్నారు

## చివరి దశ ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

-వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలి

-మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి



( జూన్ - 11- హంస కలంవార్త )

జిల్లాలో చివరి దశలో ఉన్న వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా బీర్ పూర్ మండల కేంద్రం, నరసింహుల పల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, తహసిల్దార్, ఎంపిడివో, ఎంపివో, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించిన

-రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్



( జూన్ - 11- హంస కలంవార్త )

ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొమరం భీమ్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ సిగ్నల్స్ కీలక పాత్ర పోషిస్తాయని, పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్,స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్,ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే,అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. సురేందర్రావు, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష, శ్రీకాంత్ రెడ్డి, మల్లెపూల నరసయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ రాజర్షిషా

( జూన్ - 11- హంస కలంవార్త )



మావల మండల కేంద్రంలోని కేఆర్కే కాలనీలో లబ్ధిదారుల కేటాయింపుకు సిద్ధంగా ఉన్న రెండు పడక గదుల (డబుల్ బెడ్ రూమ్) ఇళ్లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇళ్లకు సంబంధించిన విద్యుత్, త్రాగునీరు,శానిటేషన్, ఇతర పెండింగ్ పనులన్నింటినీ వెంటనే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ స్థానిక గాంధీ పార్క్ను సందర్శించి,పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పార్క్లో నిర్మిస్తున్న 7 ఫామ్ పాండ్స్,5 బోర్ వేల్ రీచార్జ్ స్ట్రక్చర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు.వీటితో పాటు పిల్లలను ఆకట్టుకునే చిల్డ్రన్ ట్రైన్, పార్క్లోని ఇతర మరమ్మతు పనులను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,మెప్మా పీడీ రాజు,హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ శ్రీనివాస్లతో పాటు ఇంజనీరింగ్,రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల. అధికారులు,కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులో నూతన కలెక్టరేట్ సీఎం చేతుల మీదుగా ప్రారంభం

-మున్సిపల్, శాతవాహన విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.

-రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

( జూన్ - 11- హంస కలంవార్త )



జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండేసేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.శాతవాహన విశ్వ విద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఆరోగ్య రంగంలో కరీంనగర్ను హెల్త్ హబ్గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్గా అప్గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల పల్లెలకూ ఆర్టీసీ సేవలను విస్తరించాలి

( జూన్ - 11- హంస కలంవార్త )

విద్యార్థులకు, ప్రజలకు, రైతులకు రవాణా వసతి మెరుగుపర్చేందుకు వీలుగా మారుమూల ప్రాంతాలకు సైతం ఆర్టీసీ సేవలను విస్తరించాలని, ప్రజలు రాకపోకలు సాగించే రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండడం లేదని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడం, ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం ప్రజల నుండి విజ్ఞప్తులు రావడాన్ని దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఐ.డీ.ఓ.సీలో ఆర్టీసీ అధికారులు, మండల పరిషత్ అధికారుల(ఎం.పీ.ఓ)తో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల పరిధిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అవసరమైన మారుమూల గ్రామాలు, తండాల వివరాలను ఎం.పీ.ఓల ద్వారా సేకరించి, ఆ జాబితాను ఆర్టీసీ అధికారులకు అందజేయించారు. ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఆయా ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల రాకపోకలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడపడం వల్ల అటు ప్రజలకు రవాణా సౌలభ్యం ఏర్పడడంతో పాటు ఆర్టీసీ సంస్థకు కూడా తగిన ఆదాయం సమకూరుతుందని అన్నారు. ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయని, ఖరీఫ్ సీజన్ పంటలు విత్తుకునేందుకు రైతులు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందుల కోసం రాకపోకలు సాగిస్తారని, ప్రజలు తమ దైనందిన అవసరాల కోసం రవాణా వసతిపై ఆధారపడతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా నివాస ప్రాంతాలు, మారుమూల గ్రామాలకు కొత్తగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపించాలని, అవసరమైన చోట ప్రయాణికులు, ప్రజల రద్దీని బట్టి బస్సు ట్రిప్పుల సంఖ్యను పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఎం.పీ.ఓలు ప్రతిపాదించిన జాబితాను పరిశీలించి, అవసరం ఉన్న అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సు సర్వీసులు




అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కొత్తగా ఏర్పడిన నివాస ప్రాంతాల ప్రజలకు కూడా రవాణా వసతి ఉండాలన్నారు. ప్రతిపాదిత రూట్లలో వచ్చే సోమవారం నుండి ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని, పక్షం రోజుల తరువాత తాను మరోమారు సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఆర్టీసీ ఆర్.ఎం మూర్తి, డిప్యూటి ఆర్.ఎం మధుసూదన్, డిపో-1 మేనేజర్ ఆనంద్, అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

## అవుట్ ఓపెన్ స్పేస్లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు

( జూన్ - 11- హంస కలంవార్త )

అవుట్ ప్లాట్లకు సంబంధించిన ఓపెన్ స్పేస్లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తూ ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మండల పంచాయతీ అధికారుల (ఎం.పి.ఓలు)తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లే అవుట్లలో ప్రజా అవసరాల కోసం 10 శాతం మేరకు కేటాయించబడిన ఓపెన్ స్పేస్లు, పార్కులు, ఇతర సామూహిక వినియోగ స్థలాలను పరిరక్షించడం అధికారులు, స్థానిక సంస్థల బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎం.పీ.ఓలను ఆదేశించారు. పలుచోట్ల ఓపెన్ స్పేస్ లలో నిర్మాణాలు జరుగుతున్నాయని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని, సంబంధిత ఎం.పీ.ఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టే వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినా, అవకతవకలకు ఆస్కారం కల్పించినా సంబంధిత మండల



పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులపై వేటు తప్పదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి మండలంలో లే అవుట్ ఓపెన్ స్పేస్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలు లేదా అనధికార నిర్మాణాలు గుర్తిస్తే వెంటనే నోటీసులు జారీ చేసి, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాములు, తేళ్ళు, ఇతర విష కీటకాల బారిన పడి విద్యార్థులు ప్రమాదాలకు లోను కాకుండా బడులు, అంగన్వాడి సెంటర్ల పరిసరాలలో పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు వంటివి ఉన్నట్లయితే వెంటనే వాటిని శుభ్రం చేయించాలని అన్నారు. సర్పంచ్ లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వాములు చేస్తూ అవసరమైతే శ్రమదానం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా నిరుపయోగంగా పాడుబడిన బావులు ఉంటే, తక్షణమే వాటిని పూడ్చివేయించాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర పరిసరాల వల్ల ఎక్కడైనా విద్యార్థులు ఎవరైనా ప్రమాదానికి గురైతే సంబంధిత ఎం.పీ.ఓలు, పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి

**-రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి**

( జూన్ - 11- హంస కలంవార్త )

ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి చంద్రయ్య,చెన్నూర్ మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ,వైస్ చైర్మన్ వినయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి 60 మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.రైతుల ఆర్థిక అభివృద్ధి కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం 1 లక్ష 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ సంవత్సరం నిర్ణీత తేదీకి ముందుగానే 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని,అకాల వర్షాల దృష్ట్యా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.జిల్లా అధికార యంత్రాంగం,పోలీస్ శాఖ సమన్వయంతో లారీలు,హమాలీల సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియ విజయవంతం చేయడం అభినందనీయమని తెలిపారు.మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ మహిళల గౌరవాన్ని పెంపొందించే విధంగా మహిళ శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణ సదుపాయం కల్పించి వివిధ వ్యాపారాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, ఆర్ టి సి అద్దె ఒప్పందంతో మహిళ సంఘాలకు బస్సులు అందించి అదనపు ఆదాయం పొందే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, సోలార్ పవర్ ప్లాంట్ లు వంటి అనేక వ్యాపారాలలో మహిళలను భాగస్వామ్యులను చేయడం జరుగుతుందని,ఆర్ టి సి బస్సుల ద్వారా ఒక్కొక్క బస్సుకు 70 వేల రూపాయల ఆదాయం చేకూరుతుందని తెలిపారు.మహిళలు వ్యాపార రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ లో 25 వేల మంది జనాభా ఉన్నారని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.చెన్నూర్ లో 5 పడకలతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 23 మంది వైద్యులతో పాటు సిబ్బందిని నియమించి వైద్య పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.10 పడకలతో ఐసీయూ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకురావడం జరిగిందని,సి సి రోడ్లు, మురుగు కాలువలు, సోలార్ హైమాస్ లైట్ల ఏర్పాటుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి దాదాపు 2 వేల మది విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.చెన్నూర్ లో పోచమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని, కూరగాయల,మాంసపు ఉత్పత్తుల మార్కెట్ ఏర్పాటు చేసి వ్యాపారులకు అవకాశం కల్పించడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 2 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వృత్తి విద్య నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 30 కోట్ల రూపాయలతో నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి ఇంటింటికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ ప్రాంతంలో 15 సంవత్సరాల వరకు నీటి కరువు లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. మున్నూరు కాపు, ముదిరాజ్, మెరుగు, పద్మశాలి,అంబేద్కర్, మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ ల ఏర్పాటుకు నిధులు అందించడం జరుగుతుందని



తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, 2వ విడతలో నియోజకవర్గానికి 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పట్టణ ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేసి 1 సంవత్సర కాలంలో టెండర్ ప్రక్రియ,నిర్మాణం చేపట్టి త్వరగా పనులు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.100 పడకల ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేపట్టి భవిష్యత్తు తరాలలో మార్పు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.విద్యా రంగంలో కేంద్ర నివేదికలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో,ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో మొదటి స్థానంలో ఉందని చెప్పేందుకు గర్వపడుతున్నామని తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో 5 వేల మంది విద్యార్థులు చేరారని తెలిపారు. బస్తీ దవాఖానాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని,మాత శిశు ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది,వైద్య పరికరాల ఏర్పాటుతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారని,వాక్సినేషన్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ మున్సిపల్ కార్యాలయానికి మంజూరైన 4చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించారు. ఒక్కొక్క వాహనం 10 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో 8 వాహనాలు కేటాయించడం జరిగిందని,ప్రస్తుతం అందిన వాహనాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాణ్యతతో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన**

**-వరి కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

( జూన్ - 11- హంస కలంవార్త )

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం ప్రక్రియ, ధాన్యం నాణ్యత పరీక్షలు పూర్తి స్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రయోజనం ప్రతి అర్హ రైతుకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరి శీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో



ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటు ంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశిం చారు. నిర్మాణానికి అవసరమైన సామగ్రి, సాంకేతిక సహకారం లబ్ధిదారులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ సొంత గృహాల్లో నివసించే అవకాశం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారికి భద్రమైన నివాసం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని, అందుకోసం అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పనుల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపి, వారి అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం,,కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల , మున్సిపల్ కమిషనర్ అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకెపి, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి

**-పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ**



( జూన్ - 11- హంస కలంవార్త )

మంచిర్యాల జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ లతో కలిసి సందర్శించి గ్రంథాలయ పరిధిలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ.. .జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రంథాలయంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి స్టేషన్ రోడ్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నన్నెవరూ ఏమిచేయలేరు

**-డబ్బులు ఎగనామం పెట్టే ఆలోచనలో ఆర్పీ**



( జూన్ - 11- హంస కలంవార్త )

వేములవాడ ప్రాంతం గాంధీనగర్ లోని ఓ మహిళా సంఘం ఆర్పీ వ్యవహారశైలి ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న స్త్రీనిధి రుణాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అట్టి ఆర్పీ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రూపు సంఘ సభ్యుల పేర్లపై తీసుకున్న రుణాల లెక్కల్లో ఒక్క గ్రూపులోనే 13 లక్షల రూపాయలు అవినీతికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మిగతా గ్రూపు లలో కూడా డబ్బులు సుమారు 28 లక్షల రూపాయలు తన స్వంతానికి వాడుకోవడం తో సంఘ సభ్యులు పలుమార్లు ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నట్లు సమాచారం. రుణాల పంపిణీ, వసూళ్లు, ఖాతాల నిర్వహణలో పారదర్శకత లేకపోవడంతో సభ్యుల్లో అసంతృప్తి పెరుగుతోంది. కొందరు సభ్యులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేక పోతున్నారు. విచారణ చేపట్టిన స్త్రీనిది సంబంధిత అధికారులు ఇప్పటివరకు సంబంధిత ఆర్పీ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రూపుల నుండి ఎంత డబ్బులు అవినీతికి పాల్పడిందో సమాచారాన్ని గోప్యంగానే ఉంచారు. మరోవైపు అధికారుల సూచనలు, నిబంధనలను కూడా ఆర్పీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అధికారుల పర్యవేక్షణను సైతం లెక్కచేయడం లేదని సభ్యులు చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో నమ్మకం పెంచాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తులే ఇలాంటి ఆరోపణలకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి నిజానిజాలు తేల్చాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. ఆర్పీ నిధులనుండి తప్పిస్తే అవినీతికి పాల్పడిన సొమ్ము ప్రభుత్వానికి జమచేయవలిసిన అవసరం ఉండదని భావిస్తున్నట్లు సంఘ సభ్యులు ఆరోపిస్తున్నారు డబ్బులు జామచేయకపోతే నన్నెవరూ ఏమి చేయలేరు అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నదని అధికారులంటే చిన్నచూపని పలువురు సంఘ సభ్యులు చర్చించుకుంటున్నారు

# క్రీడలు

## ఇండియా-ఏకు షాకిచ్చిన ఆఫ్ఘనిస్తాన్ -4 రన్స్ తేడాతో విక్టరీ



డంబుల్లా: ఇండియా-ఏ జట్టుకు ఆఫ్ఘనిస్తాన్-ఏ జట్టు షాక్ ఇచ్చింది. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా ఇవాళ జరిగిన మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో నాలుగు రన్స్ తేడాతో ఆఫ్ఘనిస్తాన్ విజయం సాధించింది. పలు మార్లు వర్షం వల్ల మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా 49 ఓవర్లలో 349 రన్స్ చేసింది. కానీ ఆఫ్ఘన్‌కు 38 ఓవర్లలో 294 రన్స్‌ను టార్గెట్‌గా ఇచ్చారు. అయితే ఆఫ్ఘన్ బ్యాటర్లు అద్భుతంగా ఆడారు. వర్షం అంతరాయం వల్ల మ్యాచ్ నిలిచిపోయే సమయానికి ఆఫ్ఘనిస్తాన్ 25.5 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 177 రన్స్ చేసింది. అయితే డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆఫ్ఘన్ జట్టు నాలుగు పరుగులు ఆధిక్యంలో ఉన్నది. ఇండియా-ఏ జట్టుకు పరాభవం ఎదురైంది. ముక్కోణపు వన్డే సిరీస్‌లో ఇవాళ ఆఫ్ఘనిస్తాన్-ఏ జట్టు చేతిలో ఓటమి పాలైంది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో నాలుగు పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్తాన్ విజయం నమోదు చేసింది. దీంతో అనూహ్యంగా ఇండియా-ఏ జట్టుకు షాక్ తగిలింది. ఆఫ్ఘన్ బ్యాటర్లలో ఇమ్రాన్ 75, బహిర్ షా 51 రన్స్ చేసి క్రీజ్‌లో ఉన్నారు. భారత జట్టులో ప్రభ్ సిమ్రన్ సింగ్ 84, తిలకవ్ వర్మ 66, రుతురాజ్ గైక్వాడ్ 66, వైభవ్ సూర్యవంశీ 44 రన్స్ చేశారు. అయితే ఆఫ్ఘన్ ఇన్నింగ్స్‌లో ఇమ్రాన్, బహిర్ మధ్య మూడో వికెట్లకు అజయేంగా 108 రన్స్ భాగస్వామ్యం ఏర్పడింది. ఇది ఆ జట్టుకు కలిసి వచ్చింది.

## వింబుల్డన్ ప్రైజ్‌మనీ 20 శాతం పెంచేశారు



లండన్: ఈ యేటి వింబుల్డన్ టెన్నిస్ విజేతలకు ప్రైజ్‌మనీ పెంచేశారు. తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ఆటగాళ్లకు పంచనున్నారు. గత ఏడాదితో పోలిస్తే ప్రైజ్‌మనీ ఈసారి 20 శాతం పెంచారు. సింగిల్స్ విజేతకు 48 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కనున్నది. ఇది సుమారు 40 కోట్లు ఉంటుంది. ఇక ఫస్ట్ రౌండ్‌లో ఓడిన ప్లేయర్‌కు కనీసం 80 వేల పౌండ్లు ఇవ్వనున్నారు. క్వాలిఫయింగ్ కాంపిటీషన్ కోసం సుమారు 6 మిలియన్ల పౌండ్లు ఖర్చు చేస్తున్నారు. దీంట్లో 25 శాతం పెరుగుదల ఉన్నది. ఓవరాల్‌గా ప్రైజ్‌మనీ సుమారు 64.2 మిలియన్ల పౌండ్లుగా ఉంది. టోర్నీ చరిత్రలోనే అత్యధికంగా ఆటగాళ పారితోషకాన్ని పెంచామని, ఆటగాళ్లను దీన్ని స్వాగతిస్తారని అనుకుంటున్నాని, ఇది చాలా పెద్ద అమౌంట్ అని ఆల్ ఇంగ్లండ్ క్లబ్ చైర్ దెబోరా జీవన్స్ తెలిపారు. క్వాలిఫయింగ్ రౌండ్‌తో పాటు అన్ని రౌండ్ల గురించి ఆలోచించామన్నారు. గ్రాండ్‌స్లామ్ నిర్వహణ ద్వారా వస్తున్న ఆదాయంలో 16 శాతం ఆటగాళ్లకు ఇవ్వాలన్న డిమాండ్ ఉందన్నారు. ఇటీవల ముగిసిన ఫ్రెంచ్ ఓపెన్‌లో ప్రైజ్‌మనీ 9.5 శాతం పెంచారు. సింగిల్స్ విజేతకు 40 కోట్లు! ఈ యేటి వింబుల్డన్ టెన్నిస్ విజేతలకు ప్రైజ్‌మనీ పెంచేశారు. సింగిల్స్ విజేతకు 48 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కనున్నది. అంటే ఇది దాదాపు 40 కోట్ల ఉంటుంది. ప్రైజ్‌మనీ పెంచాలని ఇటీవల ఆటగాళ్లు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. కానీ ఆ పెంపు పట్ల చాలా మంది ఆటగాళ్లు నిరాశను వ్యక్తం చేశారు. కొందరు ఆటగాళ్లు నిరసన కూడా చేపట్టారు. అయితే గత ఏడాది యూఎస్ ఓపెన్ కోసం 20 శాతం ప్రైజ్‌మనీ పెంచారు. ఇక ఈ ఏడాది అమౌంట్‌ను త్వరలో ప్రకటించనున్నారు. గత ఏడాది వింబుల్డన్‌లో జానిక్ సిన్నర్ మెన్స్ చాంపియన్‌గా నిలిచాడు. ఇక మహిళల విభాగంలో ఇగా స్వియాటెక్ సింగిల్స్ టైటిల్ గెలుచుకున్నది.

## ఆస్ట్రేలియా జట్టులో భారత సంతతి క్రికెటర్



భారత సంతతి క్రికెటర్ నిఖిల్ చౌదరీ ఆస్ట్రేలియా జట్టుకు ఆడబోనున్నాడు. బంగ్లాదేశ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌లో ఆల్‌రౌండర్ నిఖిల్‌కు చోటు దక్కింది. ఆరు దశాబ్దాల తర్వాత భారత క్రికెటర్ .. ఆస్ట్రేలియా తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. స్థానికంగా హోబర్ట్ హరికేన్స్ జట్టు తరపున నిఖిల్ ఆడుతుంటాడు. ఒకవేళ అన్నీ కుదిరితే, వచ్చే వారం బంగ్లాతో జరిగే టీ20 మ్యాచ్‌లో అతను ఆస్ట్రేలియా తరపున అరంగేట్రం చేయనున్నాడు. బెల్జియంలో జరుగుతున్న ఈయూ20 టోర్నీలో జేబీ బ్రూగ్స్ జట్టు తరపున నిఖిల్ ఆడుతున్నాడు. ఇటీవల ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో అతను ఉన్నాడు. లెగ్ స్పినర్ అయిన నిఖిల్.. బ్యాటింగ్ కూడా చేయగలడు. మిడిల్ ఆర్డర్‌లో బెర్త్ కోసం జోయల్ డేవిస్, ఆరన్ హార్డీతో అతను పోటీపడనున్నాడు. జూన్ 17 నుంచి 21 వరకు టీ20 సిరీస్ జరగనున్నది. బీబీఎల్ టోర్నీలో అతని ఫామ్ ఆకట్టుకున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా సెలెక్టర్లు తెలిపారు. ఆస్ట్రేలియా తరపున భారత సంతతి క్రికెటర్లు గతంలోనూ ఆడారు. గుర్విందర్ సింధు, తన్వీర్ సంఘాలు ఆస్ట్రేలియా తరపున ప్రాతినిధ్యం వహించారు. కానీ వాళ్లు 1960 కన్నా ముందు ఆసీస్ తరపున ఆడారు. చివరిసారి 1964లో రెక్స్ సెల్లార్స్ అనే గుజరాతీ ప్లేయర్ ఆసీస్ తరపున ఆడాడు. ఇక పుణెలో పుట్టిన లీసా సత్లేకర్ కొన్నాళ్లు ఆస్ట్రేలియాకు ఆడారు. ఆమె 2003లో ఆసీస్ తరపున అరంగేట్రం చేసి 2013 వరకు ఆడారు.

# బిజినెస్

## భారీగా తగ్గిన బంగారం ధర



బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. దేశ రాజధాని నగరం ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) రేటు 10 గ్రాములు ఈ ఒక్కరోజే రూ.4,300 (దాదాపు 3 శాతం) దిగి రూ.1,56,000 (అన్ని పన్నులు సహా)కు పరిమితమైంది. ఇక కిలో వెండి విలువ రూ.10,000 (4 శాతం) తగ్గి రూ.2,45,700 (అన్ని పన్నులు కలిపి)గా ఉన్నది. ఒక్కరోజే తులం రూ.4,300 డౌన్ రూ.10 వేలు దిగిన కిలో వెండి రేటు బంగారం, వెండి ధరలు బుధవారం భారీగా పడిపోయాయి. దేశ రాజధాని నగరం ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) రేటు 10 గ్రాములు ఈ ఒక్కరోజే రూ.4,300 (దాదాపు 3 శాతం) దిగి రూ.1,56,000 (అన్ని పన్నులు సహా)కు పరిమితమైంది. ఇక కిలో వెండి విలువ రూ.10,000 (4 శాతం) తగ్గి రూ.2,45,700 (అన్ని పన్నులు కలిపి)గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మళ్లీ పెరుగడం, కరెన్సీ మార్కెట్‌లో అమెరికన్ డాలర్లకు డిమాండ్ రావడంతోనే.. గోల్డ్, సిల్వర్ రేట్లలో ఈ ఆకస్మిక క్షీణతని మార్కెట్ నిపుణులు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. దీని ప్రభావం భారత్‌పై గట్టిగానే పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు సుమారు 90 శాతం దిగుమతుల ద్వారానే జరుగుతుండగా.. ఇందులో మెజారిటీ గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నాయి. కాగా, మిడిల్ ఈస్ట్‌లో పెరిగిన ఉద్రిక్తతలతో బ్యారెల్ క్రూడాయిల్ రేటు మరోసారి 90 డాలర్ల ఎగువకు చేరింది. ఈ పరిణామం.. దిగుమతిదారుల నుంచి డాలర్లకు విశేష ఆదరణను కల్పిస్తున్నదని ట్రేడింగ్ వర్గాలు పేర్కొంటున్నాయి. పైగా ద్రవ్యోల్బణ భయాలు, వడ్డీరేట్ల పెంపు వంటి అంచనాల నడుమ పసిడి, వెండికి ఇన్వెస్టర్లు దూరం జరుగుతున్నారని అంటున్నారు. హైదరాబాద్‌లో.. హైదరాబాద్‌లోనూ పుత్తడి, వెండి ధరలు దిగొచ్చాయి. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) తులం రేటు రూ.3,950 తగ్గి రూ.1,36, 450గా నమోదైంది. అలాగే కిలో వెండి రూ.2,60,000గా ఉన్నది. కాగా, గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు 90.53 డాలర్లు పడిపోయి 4,168.99 డాలర్ల వద్ద స్థిరపడింది. సిల్వర్ ధర కూడా తగ్గుముఖం పట్టి 63.87 డాలర్ల వద్ద నిలిచింది. డాలర్ల డిమాండ్‌కుతోడు, అమెరికా ట్రెజరీ బాండ్ రాబడుల్లో పెరుగుదల.. ఇన్వెస్టర్లను తమ పెట్టుబడులను గోల్డ్, సిల్వర్ నుంచి మళ్లించాయన్న విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి.హైదరాబాద్ వార్తలు ప్రధాని మోదీ పిలుపుతోనే.. బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రధాని మోదీ గత నెలలో దేశ ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు.. పెట్టుబడులను ఆపేశాయన్న అభిప్రాయాలు మార్కెట్ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. దీనికి తగ్గట్టుగానే మదుపర్లూ లాభాల స్వీకరణకు దిగారని ఆనంద్ రాఠీ వెల్త్ జాయింట్ సీఈవో ఫిరోజ్ అజీజ్ అంటున్నారు. నిజానికి అంతకుముందు నెల ఏప్రిల్‌లో రూ.3,040 కోట్ల పెట్టుబడులు రావడం విశేషం. అలాగే మార్చిలో రూ.2,266 కోట్లు, ఫిబ్రవరిలో రూ.5,255 కోట్లు, జనవరిలోనైతే ఏకంగా రూ.24,040 కోట్ల పెట్టుబడులు వచ్చినట్టు బుధవారం భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ తెలిపింది. ఓవరాల్‌గా గోల్డ్ ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్)లు నిరుడు మే నెల నుంచి ఇప్పటిదాకా రూ.70,000కుపైగానే పెట్టుబడులను ఆకర్షించాయన్నది. దీంతో గోల్డ్ ఈటీఎఫ్‌ల నిర్వహణలోని ఆస్తుల విలువ గత నెలాఖరు నాటికి రూ.1,84,571 కోట్లకు చేరిందన్నది. అయితే మేలో సీన్ రివర్స్ కావడంతో రాబోయే నెలల్లో మార్కెట్ ఎలా? ఉంటుందోనన్న భయాలు మదుపర్లలో నెలకొన్నాయి. గోల్డ్ ఈటీఎఫ్‌లకు తగ్గిన గిరాకీ ఏడాదికిపైగా మదుపర్లను విపరీతంగా ఆకట్టుకుంటూ నెలనెలా పెట్టుబడులను అందిపుచ్చుకున్న గోల్డ్ ఈటీఎఫ్‌లకు.. గత నెల మాత్రం ఆదరణ లేకుండాపోయింది. వరుసగా 13 నెలలు ఇన్‌ఫ్లోను చూసిన గోల్డ్ ఈటీఎఫ్‌లు.. మే నెలలో ఔట్‌ఫ్లోను చవిచూడాల్సి వచ్చింది. ఈ ఒక్క నెలలోనే రూ.725 కోట్ల పెట్టుబడులు తరలిపోయాయి. గత ఏడాది ఏప్రిల్ నుంచి గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడుల ఉపసంహరణ జరుగడం ఇదే తొలిసారి మరి. అయితే నాడు కేవలం రూ.5.82 కోట్ల పెట్టుబడులే వెనక్కిపోయాయి. కానీ ఇప్పుడు అంతకు దాదాపు 125 రెట్లు ఎక్కువగా పెట్టుబడుల ఉపసంహరణ జరుగడం గమనార్హం.

## పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు -నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు



పశ్చిమాసియా లో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఇవాల్టి ట్రేడింగ్‌లో భారత ఈక్విటీ మార్కెట్‌లు నష్టాలతో ముగిశాయి. ఇరాన్ తన సైనిక చర్యను తీవ్రతరం చేసిందనే వార్తలతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీనపడింది. రోజంతా ఒడుదొడుకులకు లోనైన సూచీలు చివరికి నష్టాలు మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 150.63 పాయింట్లు నష్టపోయి 73,832.55 వద్ద, నిఫ్టీ 53.35 పాయింట్లు తగ్గి 23,161.60 వద్ద ముగిశాయి. ఇరాన్‌కు తగినంత సమయం ఇచ్చినా చర్చలకు రాలేదని, ఇప్పుడు పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై తీవ్రంగా దాడి చేస్తామని ఆయన స్పష్టం చేయడంతో మార్కెట్లలో ఆందోళన పెరిగింది. దీనికి తోడు అమెరికా దాడుల తర్వాత వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించడం ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది. ఈ పరిణామంతో ప్రపంచ చమురు సరఫరాకు అంతరాయం కలుగవచ్చని, ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్‌కు తగినంత సమయం ఇచ్చినా చర్చలకు రాలేదని, ఇప్పుడు పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై తీవ్రంగా దాడి చేస్తామని ఆయన స్పష్టం చేయడంతో మార్కెట్లలో ఆందోళన పెరిగింది. దీనికి తోడు అమెరికా దాడుల తర్వాత వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించడం ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది. ఈరోజు ట్రేడింగ్‌లో బ్రాడర్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి మరింత ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.81 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.67 శాతం చొప్పున పతనమయ్యాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్, కెమికల్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై తీవ్రంగా దాడి చేస్తామని ఆయన స్పష్టం చేయడంతో మార్కెట్లలో ఆందోళన పెరిగింది. దీనికి తోడు అమెరికా దాడుల తర్వాత వ్యూహాత్మకంగా కీలకమైన ప్రైవేట్ బ్యాంక్, ఫార్మా సూచీలు మార్కెట్లకు మద్దతుగా నిలిచి నష్టాలను కొంతమేర తగ్గించాయి. మరోవైపు డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రెండు రోజుల లాభాల తర్వాత రూపాయి విలువ పడిపోయింది.

# మెగా హీరోల దూకుడు ౯౦౦ కోట్ల బిజినెస్

తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం మెగా హీరోల హవా కొనసాగుతోంది. వరుస విజయాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ మెగా ఫ్యామిలీ హీరోలు మరోసారి తమ స్టార్ పవర్‌ను నిరూపిస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్ నటించిన తాజా చిత్రాలు భారీ వసూళు నమోదు చేయడంతో మెగా అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ఒక్కో హీరో ఒక్కో స్టైల్‌లో ప్రేక్షకులను అలరిస్తూ, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 2025లో విడుదలైన ఓజీ ద్వారా పవన్ కళ్యాణ్ అభిమానులకు సరికొత్త అనుభూతిని అందించారు. స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో కనిపించిన పవన్, తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, పవన్ లుక్, డైలాగ్స్ అభిమానుల్లో భారీ క్రేజ్‌ను తీసుకువచ్చాయి. విడుదల అనంతరం ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి పవన్ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఇక మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సంక్రాంతి బరిలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. 70 ఏళ్ల వయసులోనూ తన ఫిట్‌నెస్, ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో చిరంజీవి మరోసారి ప్రేక్షకులను మెప్పించారు. తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం మెగా హీరోల హవా కొనసాగుతోంది.



వరుస విజయాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ మెగా ఫ్యామిలీ హీరోలు మరోసారి తమ స్టార్ పవర్‌ను నిరూపిస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్ నటించిన తాజా చిత్రాలు భారీ వసూళు నమోదు చేయడంతో మెగా అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. కొత్త లుక్‌తో తెరపై కనిపించిన ఆయనకు అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం కూడా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి సంక్రాంతి సీజన్‌లో భారీ విజయంగా నిలిచింది. దూసుకుపోతున్న చిత్రం పెద్ది. పాత్ర కోసం చేసిన కష్టం ప్రేక్షకులను ఆకట్టుకుంది. భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, త్వరలోనే రూ.400 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తంగా పవన్ కళ్యాణ్ ‘ఓజీ’, చిరంజీవి ‘మన శంకర వరప్రసాద్ గారు’, రామ్ చరణ్ ‘పెద్ది’ చిత్రాలు కలిసి రూ.900 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇటీవల కాలంలో టాలీవుడ్ ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య ఈ భారీ విజయాలు పరిశ్రమకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# విశ్వక్ సేన్ ప్రశ్నలకు అల్లు అరవింద్ ఫన్నీ సమాధానాలు



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఒకే వేదికపై కనిపిస్తే వినోదానికి కొదవ ఉండదని మరోసారి నిరూపితమైంది. తాజాగా దీవానా సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ఈవెంట్‌లో వీరిద్దరి మధ్య జరిగిన సరదా సంభాషణలు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాయి. ప్రత్యేకంగా విశ్వక్ సేన్ అడిగిన ప్రశ్నలు, వాటికి అల్లు అరవింద్ ఇచ్చిన సమాధానాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈవెంట్‌లో మాట్లాడిన విశ్వక్ సేన్, గీతా ఆర్ట్స్ నిర్మాతలపై సరదాగా వ్యాఖ్యలు చేశారు. సాధారణంగా నిర్మాతలు ఎక్కువ సినిమాలు చేస్తే ఒత్తిడితో జుట్టు ఊడిపోతుంది. కానీ గీతా ఆర్ట్స్ వాళ్లు మాత్రం ఎప్పుడూ యంగ్‌గా, స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ఆ సీక్రెట్ ఏంటో చెప్పాలి అంటూ ప్రశ్నించారు. దీనికి స్పందించిన అల్లు అరవింద్ చిరునవ్వుతో స్పందించగా, సభలో నవ్వులు పూశాయి. గీతా ఆర్ట్స్‌కు చెందిన యువ నిర్మాతలు కూడా చాలా యాక్టివ్‌గా, స్మార్ట్‌గా కనిపిస్తున్నారని విశ్వక్ సరదాగా వ్యాఖ్యానించారు. అవసరమైతే నా తొలి సినిమా రోజుల్లా మళ్లీ ఆడిషన్ ఇస్తాను. కానీ మీ బ్యానర్‌లో ఒక సినిమా చేసే అవకాశం ఇవ్వండి అని అన్నారు. దీనికి అల్లు అరవింద్ వెంటనే స్పందిస్తూ, “ఈ మధ్య నువ్వు రెమ్యూనరేషన్ ఎక్కువ అడుగుతున్నావు” అంటూ సరదా కౌంటర్ ఇచ్చారు. అదే జోష్‌లో విశ్వక్ సేన్, మీ దగ్గర డబ్బులు బాగానే ఉన్నాయి సార్. మాలాంటి వాళ్లకు కూడా కొంచెం పంచండి. ఈ థియేటర్ కూడా మీదే, మీరు కూర్చున్న కుర్చీ కూడా మీదే అంటూ చమత్కరించారు. దీంతో సభలో నవ్వుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా మరో ఆసక్తికర ప్రతిపాదన కూడా చేశారు విశ్వక్. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో స్టూడియో నిర్మించాలని, అవసరమైతే తన స్థలం కూడా ఇస్తానని సరదాగా అల్లు అరవింద్‌కు సూచించారు. ఈ వ్యాఖ్యలు కూడా అభిమానులను అలరించాయి. ‘వన్ సైడ్ లవ్’ కామెంట్స్ వైరల్! టాలీవుడ్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, సరదా సంభాషణలు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాయి. ‘దీవానా’ చిత్రానికి “వన్ సైడ్ లవ్” అనే ట్యాగ్‌లైన్ ఉండటంతో, విశ్వక్ సేన్ మరో ఆసక్తికర ప్రశ్న వేశారు. సార్.. మీ జీవితంలో వన్ సైడ్ లవ్ స్టోరీస్ ఏమైనా ఉన్నాయా? అని అడిగారు. దీనికి స్పందించిన అల్లు అరవింద్, “ఒకటా.. రెండా..? లెక్కలేనన్ని ఉన్నాయి” అంటూ సమాధానం ఇవ్వడంతో ప్రేక్షకులు ఆశ్చర్యపోయారు. ఆయన సమాధానం విన్న వెంటనే సభలో నవ్వులు వెల్లువెత్తాయి.

# అల్లు అర్జున్ ఎదుగుదల అద్భుతం





ఒకప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో ఫ్యామిలీ ఆడియన్స్‌కు ఎంతో దగ్గరైన హీరోల్లో వడ్డే నవీన్ ఒకరు. తనదైన శైలిలో భావోద్వేగభరితమైన కథలు, కుటుంబ కథా చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఆయన కొంతకాలంగా వెండితెరకు దూరంగా ఉన్నారు. అయితే ఇప్పుడు మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తూ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. వడ్డే నవీన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు. ఈ సినిమా ద్వారా మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఆయన ప్రస్తుతం ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ‘ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు’ సినిమా కోసం ఎంతో ఉత్సాహంగా పనిచేశానని వడ్డే నవీన్ తెలిపారు. కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్న భావన కలుగుతోందని, ప్రేక్షకులు తనను మళ్లీ ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. సినిమా షూటింగ్ సమయంలో ఎంత ఎనర్జీతో పనిచేశానో, ఇప్పుడు ప్రమోషన్లలో కూడా అదే ఉత్సాహాన్ని కొనసాగిస్తున్నానని చెప్పారు. ఇంటర్వ్యూలో భాగంగా ప్రస్తుతం తెలుగు సినిమా స్థాయి, పాన్ ఇండియా మార్కెట్ గురించి మాట్లాడిన వడ్డే నవీన్, ముఖ్యంగా అల్లు అర్జున్ ఎదుగుదలను ప్రశంసించారు. గత పదేళ్లలో అల్లు అర్జున్ సాధించిన విజయాలు నిజంగా అద్భుతం. ఆయన కెరీర్ గ్రోత్ చాలా ప్రత్యేకంగా ఉంది. తెలుగు సినిమాను దేశవ్యాప్తంగా తీసుకెళ్లిన హీరోల్లో ఆయన కూడా ఒకరు అని అన్నారు. తెలుగు సినిమా పాన్ ఇండియా స్థాయికి చేరుకోవడంపై మాట్లాడిన వడ్డే నవీన్, బాహుబలి మరియు పుష్ప సినిమాల విజయాలను పోల్చుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాహుబలి విజయం కొంతవరకు ఊహించిందే. ఎందుకంటే ఆ సినిమా స్కేల్, విజువల్స్, కథనం అన్నీ చాలా పెద్ద స్థాయిలో రూపొందించబడ్డాయి. ఆయన కెరీర్ గ్రోత్ చాలా ప్రత్యేకంగా ఉంది. తెలుగు సినిమాను దేశవ్యాప్తంగా తీసుకెళ్లిన అలాంటి సినిమా దేశవ్యాప్తంగా ప్రభావం చూపుతుందని ముందే అంచనా వేయొచ్చు అని అన్నారు. అయితే ‘పుష్ప’ విషయంలో పరిస్థితి పూర్తిగా భిన్నమని పేర్కొన్నారు. పుష్ప సినిమా సాధించిన క్రేజ్, ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో వచ్చిన ఆదరణ నిజంగా ఆశ్చర్యకరమైనది. ఆ స్థాయి రెస్పాన్స్‌ను చాలామంది ఊహించి ఉండరు. ఒక్కసారిగా అల్లు అర్జున్‌కు దేశవ్యాప్తంగా వచ్చిన గుర్తింపు ప్రత్యేకమైనది అని వడ్డే నవీన్ అభిప్రాయపడ్డారు. పుష్ప పాత్ర, డైలాగ్స్, మేనరిజమ్స్, పాటలు దేశమంతటా వైరల్ కావడం వల్ల అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్‌గా మారారని ఆయన తెలిపారు.

# సూర్య ‘డైరెక్టర్’తో సినిమా? టాలీవుడ్



కోలీవుడ్ వర్గాల్లో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన వార్త హల్‌చల్ చేస్తోంది. వైవిధ్యభరితమైన పాత్రలతో దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ సంపాదించుకున్న స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఇటీవలే ‘కరుప్పు’ చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, తన నటనతో విమర్శకుల ప్రశంసలు సైతం దక్కించుకుని మంచి జోష్‌లో ఉన్నారు సూర్య. ఈ ఉత్సాహంతోనే ఆయన తన తదుపరి చిత్రాలను శరవేగంగా పూర్తి చేసే పనిలో పడ్డారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తన 46వ చిత్రమైన ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ షూటింగ్‌ను ముగించుకుని, విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు చిత్రబృందం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా విడుదలైన వెంటనే సూర్య ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా తన 47వ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నాడు. క్రేజీ డైరెక్టర్ జీతూ మాధవన్ దర్శకత్వంలో ‘సూర్య 47’ సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రంతో పాటు సూర్య ఫ్యూచర్ లైనప్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లు పా రంజిత్, టి.జె.జ్ఞానవేల్ వంటి ప్రముఖ దర్శకులు కూడా లైన్‌లో ఉన్నారు. వీరితో చేయబోయే సినిమాలు కూడా విభిన్నమైన జోనర్లలో ఉండబోతున్నాయని సమాచారం. అయితే వీటన్నింటికంటే ముఖ్యంగా ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో సూర్య కెరీర్‌కు సంబంధించిన ఒక ల్యాండ్‌మార్క్ మూవీ గురించిన చర్చ చాలా బలంగా నడుస్తోంది. సూర్య సినీ ప్రస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన, మైల్‌స్టోన్ లాంటి 50వ చిత్రాన్ని టాలీవుడ్ టాప్ కమర్షియల్ మాస్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కించబోతున్నారనే టాక్ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా వినిపిస్తోంది. రిలీజ్ చేసేందుకు చిత్రబృందం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంతో పాటు సూర్య ఫ్యూచర్ లైనప్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లు పా రంజిత్, టి.జె.జ్ఞానవేల్ వంటి ప్రముఖ దర్శకులు కూడా లైన్‌లో ఉన్నారు. వీరితో చేయబోయే సినిమాలు కూడా విభిన్నమైన జోనర్లలో ఉండబోతున్నాయని సమాచారం. అనిల్ రావిపూడి చెప్పిన ఒక వినూత్నమైన కమర్షియల్ లైన్ సూర్యకు విపరీతంగా నచ్చిందని, అందుకనే ఈ మైల్‌స్టోన్ ప్రాజెక్ట్‌ను ఆయనకు అప్పగించే ఆలోచనలో సూర్య ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన చర్చలు ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్నాయని, అన్ని కుదిరితే త్వరలోనే ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449